


## కూకట్‌పల్లి: JNTUలో మెగా జాబ్ మేళా

JNTUలో మార్చి 1వ తేదీన మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ వీసీ కిషన్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను సోమవారం ఆవిష్కరించారు. యూనివర్సిటీ ఇండస్ట్రీ ఇంటరాక్షన్, నిపుణ హ్యూమన్ డెవలప్మెంట్ సొసైటీ, హెచ్ఆర్‌-కో ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వీసీ తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో 100కు పైగా కంపెనీలు పాల్గొంటున్నాయని అన్నారు.

# నవభూమి

## మార్చి 1న జేఎన్టీయూ హెచ్‌లో 2025 మెగా జాబ్ ఫెయిర్

### గోడపత్రికను ఆవిష్కరించిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి



కూకట్‌పల్లి, ఫిబ్రవరి 24, (నవభూమి (ప్రతినిధి) : మార్చి 1న తేదిన జేఎన్టీయూ హెచ్ ఆధ్వర్యంలో నిపుణ, సేవా ఇంటర్నేషనల్ సహకారంతో మెగా జాబ్ ఫెయిర్ 2025 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జేఎన్టీయూ హెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని జాబ్ మేళాకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాబ్ ఫెయిర్ విద్యార్థులు, ఉద్యోగార్థులకు ఐటీ, ఫార్మా, ఇంజనీరింగ్, బ్యాంకింగ్, రిటైల్, తయారీ, మేనేజ్‌మెంట్ రంగాల్లో విశేష ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావంతో ఉద్యోగ రంగం మారుతున్న నేపథ్యంలో, నైపుణ్యాల అభివృద్ధి అవసరమైన అంశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు, నిపుణ ఫౌండేషన్ డైరెక్టర్ సుభద్రా రాణి మయూరాం, ఇండస్ట్రియల్ ఇంటరాక్షన్ డైరెక్టర్ డా. ఏ. రజని, డిప్యూటీ డైరెక్టర్ డా. జి. సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ంగళవారం 25 ఫిబ్రవరి 2025

## జేఎన్టీయూహెచ్ ఆధ్వర్యంలో మార్చి 1న మెగా జాబ్ ఫెయిర్

నిఘా నేత్రం, తెలంగాణ ఇంచార్జ్ జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్ జేఎన్టీయూహెచ్ ఆధ్వర్యం మెగా జాబ్ ఫెయిర్ మార్చి 1, 2025న నిర్వహించబడుతోంది నిపుణ %ఎ% సేవా ఇంటర్నేషనల్ సహకారంతో ఈ కార్యక్రమ జరగనుంది. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిష కుమార్ రెడ్డి గోడపత్రికను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించా . ఈ కార్యక్రమంలో రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రా డా. కె. వెంకటేశ్వరరావు, నిపుణ ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీమతి సుభ రాణి మయూరాం, ఇండస్ట్రియల్ ఇంటరాక్షన్ డైరెక్టర్ డా. ఏ. రజ



డిప్యూటీ డైరెక్టర్ డా. జి. సురేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, " జాబ్ ఫెయిర్ విద్యార్థులు మరియు ఉద్యోగార్థులకు ఐటీ, ఫార్మా ఇంజనీరింగ్, బ్యాంకింగ్, రిటైల్, తయారీ, మేనేజ్‌మెంట్ రంగా విశేష ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుందని" తెలిపారు. అలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%AI%) ప్రభావంతో ఉద్యోగ రంగ మారుతున్న నేపథ్యంలో, నైపుణ్యాల అభివృద్ధి అవసరమైన అంశమ పేర్కొన్నారు. అంతేకాక, ఈ జాబ్ ఫెయిర్‌ను విజయవంతం నిర్వహించేందుకు సహకరిస్తున్న ప్రింట్ %ఎ% ఎలక్ట్రానిక్ మీడియ మిత్రులకు వైస్ ఛాన్సలర్ ధన్యవాదాలు తెలియజేశారు.